# యూనిట్ 1 ప్రశ్నా పత్రము

విషయం: సాంఘిక శాస్త్రం　　　　తరగతి: 10 వ

సమయం　: 1 గంట　　　　మార్కులు: 25

**I.క్రింది ప్రశ్నలకు సరియైన సమాధాన్ములను 4 లేదా 5 వాక్రములలో రాయండి.　　3X2=6M**

1. మొదటి ప్రపంచ యుద్ధ కారణాలలో ఒకటి, "రహస్య ఒప్పందాలు" దానిపై ఒక లఘు సమాధానం వ్రాయుము?
2. "రాజేశ్వరి ఒక భవన నిర్మాణ కార్మికురాలు. ఆమెకు ఒక నెలలో 10 లేదా 12 రోజులు మాత్రమే పని ఉంటుంది. మిగిలిన రోజులలో ఆమెకు పని మరియు వేతనం ఉండవు" అవ్యవస్థీకృత రంగం'ను కొన్ని ఉదాహరణలతో వివరింపుము?
3. ద్వీపకల్ప పీఠభూమి భౌతిక లక్షణాలను గురించి 4 వాక్యాలలో వివరింపుము?

**II.క్రింది ప్రశ్నలకు సమాధానములను ఒకటి లేదా రెండు వాక్యాలలో రాయండి.　　3X1=3M**

4. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన 'అంతర్జాతీయ సంస్థ' ఏది? దాని స్థాపనకు ప్రేరకుడు ఎవరు?
5. శిశు మరణాలను నిర్వచింపుము?
6. భారత కాలమానానికి , గ్రీనిచ్ కాలమానానికి గల సమయ బేధం ఎంత?

**III.క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు 10-15 వాక్యాలలో సమాధానమివ్వండి.　　3X4=12M**

7. భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు. - కారణాలు ఏమిటి?

8.

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

1.హాజరు శాతం అధికంగా ఏ రాష్ట్రంలో ఉన్నట్లు తెలుస్తున్నది?

2.తక్కువ అక్షరాస్యత ఎ రాష్ట్రంలో ఉన్నది?

3. 'నికర హాజరు శాతం' ను నిర్వచింపుము?

4. పంజాబ్ రాష్ట్రంలో 1000కి ఎన్ని శిశుమరణాలు సంభవిస్తున్నాయి.

9. మీ కివ్వబడిన ప్రపంచ పటంలో క్రింది వానిని గుర్తించండి.
   a. అమెరికా సంయుక్త రాష్ట్రాలు　　c. టర్కీ
   b. పోలండ్　　d. జపాన్.

**IV. సరియైన సమాధానమును ఎంపిక చేసుకొని కుండలిలో వ్రాయండి.　　8X ½ =4M**

10. మహారాష్ట్ర, గోవాలలో విస్తరించియున్న తీరప్రాంతంను యిలా వ్యవహరిస్తారు.　　(　　)
    ఎ) కెనడా　　బి) మలబార్　　సి) కొంకణ్　　డి) కోరమాండల్
11. 2012 సంIIలో ______ డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం గల దేశాలు అంటారు　　(　　)
    ఎ) 1035　　బి) 9500　　సి) 2566　　డి) 12600
12. విద్యపై సగటున ప్రతి విద్యార్థిపై 1,049 రూపాయల ఖర్చు పెడుతున్న రాష్ట్రాలలో యిదిలేదు.　　(　　)
    ఎ) పంజాబ్　　బి) ఆంధ్ర ప్రదేశ్　　సి) తమిళనాడు　　డి) హిమాచల్ ప్రదేశ్
13. 'వర్సయిల్ సంధి' ఈ యుద్ధానికి ముగింపు పలికింది.　　(　　)
    ఎ) కొరియా యుద్ధం　　బి) రష్యా, జపాన్ యుద్ధం
    సి) మొదటి ప్రపంచ యుద్ధం　　డి) రెండవ ప్రపంచ యుద్ధం
14. 'కుడుంకుళం' ప్రాంత ప్రజలు క్రింది వానిలో వేని కొరకు ఉద్యమించారు.　　(　　)
    ఎ) రక్షణ　　బి) జీవనోపాధి　　సి) భద్రత　　డి) ప్రైవసీ
15. భారతదేశ విభజన సమయంలో వలస వచ్చిన వారి కోసం ఈ క్రింది ప్రాంతంలోని అడవులను తొలగించి, వ్యవసాయ భూములుగా మార్చారు.
    ఎ) బాబర్　　బి) టెరాయి　　సి) ఖాదర్　　డి) భంగర్
16. ఆర్థిక సంవత్సరం సాధారణంగా ఈ నెలలో ప్రారంభమౌతుంది.　　(　　)
    ఎ) ఫిబ్రవరి　　బి) మార్చి　　సి) ఏప్రిల్　　డి) మే
17. ఎరిక్ హాబ్స్ బామ్- శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొన్నాడు.　　(　　)
    ఎ) 19　　బి) 20　　సి) 21　　డి) 18